# INTERNATIONAL INDIAN SCHOOL,DAMMAM
## Summative Assessment - 1 ( JUNE 2014 )
**SUB - TELUGU, CLASS - VII** **Time : 3 : hours**
**Marks : 90**

---

**Write all the answers in answer sheet.**

A) ఈ క్రింది ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించుము. 4m

( Fill in the blanks using the given hints. )

1) ________________ ఖండములోనే అతి పెద్ద జలాశయముగా ప్రసిద్ధి చెందింది.

ఎ) ఆసియా బి) ఆఫ్రికా సి) ఆస్ట్రేలియా

2) ఇక్కడ ________________ మెగావాట్ల విద్యుత్ తయారగును.

ఎ) 100 బి) 200 సి) 300

3) కవిత్రయములో మొదటివాడు ________________

ఎ) ఎఱ్ఱాప్రగడ బి) నన్నయ్య సి) తిక్కన

4) ప్రోలయ వేమారెడ్డి ________________ శతాబ్దికి చెందిన కవి.

ఎ) 15 వ బి) 13 వ సి) 14 వ

5) ఆదికవి అను బిరుదము వచ్చినది ________________

ఎ) తిక్కనకు బి) నన్నయ్యకు సి) ఎఱ్ఱాప్రగడకు

6) అఫ్జల్ ఖాన్ ________________ సుల్తానుల వద్ద ఉద్యోగి.

ఎ) బిజాపుర బి) అహమద్ సి) బీదర్

7) శివాజీ ________________ వయస్సు వచ్చు సరికి సాటిలేని వీరుడయ్యెను.

ఎ) 18 సంవత్సరముల బి) 16 సంవత్సరముల సి) 20 సంవత్సరముల

8) షాహాజీ భోంస్లే ________________ సుల్తానుల వద్ద ఉద్యోగిగా ఉండెను.

ఎ) బిజాపుర బి) అహమద్ సి) మొగలు

B) ఈ క్రింది పదములకు వచనములను వ్రాయుము. .( plurals any 6) 6m

1) సందర్శకుడు _ 2) మంత్రి _

3) దుర్గము _ 4) శతాబ్దము _

5) ఉద్యోగి _ 6) వీరుడు _

7) కవి _ 8) జలాశయం _

C) ఈ క్రింది ఖాళీలను పూరింపుము. ( fill in the blanks) 7m

1) శివాజీ ఉక్కుతునకల వంటి యువకులను ________________ గా చెసెను.

2) శివాజీ తన పంజాతో ________________ను చీల్చి హతమార్చెను.

3) ___________________రాజుల కాలంలో నాగార్జునుడు ఇచ్చట విద్యను చెప్పాడు

4) ఇక్కడ ___________________ విద్యుత్ తయారగును.

5) ఈ ఆనకట్ట ఎత్తు _________________మీటర్లు.

6) పదకొండవ శతాబ్దములో వేంగి దేశమును ___________________ అను రాజు పరిపాలించెను.

7) కవిత్రయమనగా ________________ కవులు.

D)ఈ క్రింది పదములకు వ్యతిరేకపదములు వ్రాయుము. ( Opposites any 6) 6m

1) ప్రసన్నము x  2) ఎత్తు x

3) జయము x  4) జన్మించు x

5) మొదటివాడు x  6) క్లిష్టము x

7) పొడవు x  8) కుడిపైపు x

E) ఈ క్రింది ఖాళీలలకు సరియైన జవాబులను గుర్తించండి.(Under line correct answer) 3m

1) సాగునీరు, త్రాగునీరు అందిచుటకు దీనికి _________ కాల్వలు కలవు. ( రెండు , నాలుగు )

2) ఎఱ్ఱాప్రెగడ ________________ ను రచించెను. ( అరణ్య పర్వము , సభాపర్వము )

3) నాగార్జున సాగర్___________________ జిల్లాలో కలదు. ( నల్లగొండ , గుంటూరు )

4) సాగర్ మధ్యలో ఎత్తైన,____________ కొండ గలదు. ( విశాలమైన , ఇరుకైన )

5) నంది కొండకు ________లో వెళ్ళతారు. ( రైలు , స్టీమర్ )

6) నన్నయ _______________ శతాబ్దికి చెందినవాడు (పదకొండవ , పదమూడవ)

F) ఈ క్రింది పదములకు అర్ధములను వ్రాయుము. ( Meanings any 6) 6m

1) నానుడి =  2) సందర్శించుట =

3) సుమారు =  4) శంకుస్థాపన =

5) శేషము =  6) ఆదికవి =

7) ఆధీనము =  8) వివాదము =

G) ఈ క్రింది ఖాళీలను సరియైన జవాబులతో పూరింపుము. 4m

( Fill in the blanks using the given hints)

విజయపురి    జవహార్    అగ్రగణ్యుడు    తిక్కన

మహాభారతము    మనుమసిద్ధి    వ్యాకరణము    ఆదర్శప్రాయమైనది

1) శివాజీ భారత వీరులలో ________________.

2) ____________ నుండి నంది కొండకు స్టీమర్ లో వెళ్ళాలి.

3) శివాజీ చరిత్ర భారతీయ యువకులకు __________________ .

4) ______________ పంచమ వేదమని ఖ్యాతి గాంచినది.

5) కుడివైపున ఉన్న కాలువను ________________ కాలువ అంటారు.

6) తిక్కన __________________అను రాజుకు మంత్రిగా, ఆస్థాన కవిగా పేరుగాంచెను.

7) నన్నయ్య తెనుగు భాషకు ఆంధ్రశబ్ద చింతామణియను ___________________ను వ్రాసెను.

8) నిర్వచనోత్తర రామాయణమును వ్రాసినది _________________.

H) ఈక్రింది పదాలను సొంతవాక్యములలో ఉపయోగించుము. ( Frame sentences any five.) 5m

1) మనోహరం    2) సంరక్షణ    3) నానుడి    4) అనువాదము

5) వివాదము    6) అదను    7) దండు

I)ఈ క్రింది వాక్యములను చదివి తప్పైనచో తప్పు(x)ఒప్పైనచో ఒప్పు(✓) గుర్తులను పెట్టుము.3m

(Write true or false.)

1) భారతమునకు పంచమ వేదమని పేరు. ( )

2) అఫ్జల్ ఖాన్ శివాజీని హతమార్చుటకు యుక్తిని పన్నెను. ( )

3) నందికొండ సాగర్ మధ్యలోకలదు. ( )

4) సంస్కృత భారత గ్రధ కర్త వేదవ్యాసుడు. ( )

5) సాగర్ వద్ద వన్యమృగ సంరక్షణ కేంద్రం కలదు. ( )

6) క్రైస్తవుల సాగరమాత ఆలయం ఆకర్షణీయమైనది. ( )

j) ఈ క్రింది ఇచ్చిన పదములలో సరియైన పదాన్ని గుర్తించండి.(Write the correct word.) 4m

1) కళాఖండాలు    కళఖండాలు    కళాఖాండాలు

2) మహాబారతము    మహాభారతము    మహభారతము

3) ఛత్రపతి    చత్రాపతి    చత్రపతి

| | | |
|---|---|---|
| 4) ప్రసనము | పసన్నము | ప్రసన్నము |
| 5) చారితాత్మక | చారిత్రాత్మక | చారిత్రాతమక |
| 6) రామదాసు | రమదాసు | రామదసు |
| 7) ననయ్య | నన్నయ్య | న్ననయ |
| 8) బొద్దభికువు | బౌద్దభికువు | బౌదభికువు |

k) ఈక్రింది వానిని జతపరుచుము. ( Match the following) 4m

| | | |
|---|---|---|
| 1) కృష్ణా నదిపై | ( ) | a) నన్నయ్య |
| 2) వాగను శాసనుడు | ( ) | b) శివాజీకి వీరుల కథలను చెప్పెను |
| 3) నాగార్జున సాగర్ | ( ) | c) శివాజీకి ప్రాచీన వైదిక సంప్రదాయములను నేర్పెను |
| 4) రామదాసు | ( ) | d) నిర్వచనోత్తర రామాయణము |
| 5) తిక్కన | ( ) | e) జలాశయం |
| 6) దాదాజీ ఖాండదేవుడు | ( ) | f) ఆచార్య నాగార్జునుడు |
| 7) బౌద్ధభికువు | ( ) | g) శివాజీకి యుద్ధవిద్యను నేర్పెను |
| 8) జీజీబాయి | ( ) | h) నాగార్జున సాగర్ కట్టబడినది. |

L) ఈక్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. 8m

Write the answers for the following questions.

1) పురుషములు ఎన్ని రకములు ? అవి ఏవి ?

2) ఈ క్రింది క్రియలు ఏపురుషమునకు చెందినవో తెలుపుము.

a) వచ్చితిని _

b) మాట్లాడుచున్నాను _

c) ఆడుకొనుచుండిరి _

d) భోజనము చేసితిరి _

3) ఎక వచనము అనగా నేమి ? ఉదాహరణలు వ్రాయుము ?

4) ఈ క్రింది పదములలో ఎకవచనములను బహువచనములను విడివిడిగా వ్రాయుము.

| | | | |
|---|---|---|---|
| 1. గ్రధము | 2. పుస్తకములు | 3. కాళ్ళు | 4. బాలిక |
| 5. కుమారులు | 6. గ్రామములు | 7. సూర్యుడు | 8. జంతువు |

M) ఈక్రింది ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. 7m

1) శివాజీ ఏ బిరుదముతో రాజయ్యెను ?

2) కవిత్రయము అనగా ఎవరు ?

3) నాగార్జున సాగర్ ను ఎచ్చట నిర్మించారు ?

4) ఎత్తి పోతల ప్రాజెక్ట్ ఎచ్చట కలదు ?

5) నన్నయ్య బిరుదములేవి ?

6) శివాజీ తల్లి దండ్రుల పెర్లేమిటి ?

7) ఎఱ్ఱప్రగడ రచించిన గ్రంధములేవి ?

N) ఈక్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. Write any four. 8m

1) నాగార్జున సాగర్ కుడి కాలువ గురించి వ్రాయుము?

2) ఎవరెవరు శివాజీని వీరునిగా తీర్చిదిద్దిరి ?

3) నన్నయ్య ఎవరి అస్థాన కవి ? నన్నయ్య రచించిన గ్రంధములేవి ?

4) నాగార్జున సాగర్ కు ఆపేరు ఎందుకు వచ్చింది ?

5) మహారాష్ట్ర ఎవరి ఆధీనములో ఉండెను ?

O) ఈ క్రింది వానిలోఎదో ఒక విషయము గురించి వ్రాయుము. Write any one. 5m

1) వార్తాపత్రికలు 2) గ్రంధాలయాలు

P) ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింద యిచ్చిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. 10m

500 సంవత్సరాల క్రితం విజయనగరమనే సామ్రాజ్యాన్ని శ్రీ కృష్ణదేవరాయులు పరిపాలించేవారు. ఆయిన ఒక రోజు నిద్రలో ఒక కల కన్నారు. ఆ కలలో ఆయనకొక అందమైన భవనము కనిపించింది. ఆ భవనం ఆకాశంలో తేలుతూ, లక్ష దీపాలతో చాలా అద్భుతంగా వుంది. తలుచుకుంటే చాలు, మాయమైపోయే ఆ భవనాన్ని కలలో చూసిన రాయలు ఆ కలను మరువలేకపోయారు. మర్నాడు సభలో ఆయిన ఆ కలను వివరించి దాన్ని నిజం చేయాలన్న ఆయిన గట్టి నిర్ణయాన్ని అందరికీ తెలిపేరు. అది విన్న వారంత అలాంటి భవనమును ఎలా కట్టగలము. అసలు గాలిలో తేలే భవనాన్ని కట్టడం అసాధ్యము కదా అని నచ్చచెప్పడానికి ప్రయత్నించారు. రాయులు కోపగించుకుని,అదంతా నాకు అనవసరం. మీరేంచేస్తారో నాకు తెలీదు కాని నా కల నిజమవ్వాలి. అలాంటి భవనాన్ని కట్టిన వారికి నేను లక్ష వరహాల బహుమానము ఇస్తాను. లేదా మీరందరు నాకు కనిపించకండి" అని ఆజ్ఞా పించారు. విన్నవారంత నిర్ఘాంతపోయారు. ఎన్ని రోజులు గడిచినా రాయులు ఆ కలను మరువలేదు.ఒక రోజు సభకొక వృద్ధుడు వచ్చాడు. నెరిసిపోయిన గెడ్డం, జుత్తు, మీసాలతో పాపం అతి కష్టం మీద కర్ర తో నడుస్తున్నాడు. నాకు అన్యాయం జరిగింది,

న్యాయం చేయండి అని రాయులవారి ని ప్రార్థించాడు. "నీకేమన్యాయం జరిగిందో నిర్భయంగా చెప్పు, నేను న్యాయం చేస్తాను" అని రాయులు హామి ఇచ్చారు."నా దగ్గిర నూరు నాణాలున్నాయి స్వామి, అవి ఒకరు దొంగలించుకుపోయారు. నాకు వారెవరో తెలుసు, నా నాణాలు అడిగి ఇప్పించండి" అని ఆ వృద్ధుడు విన్నపించాడు.శ్రద్ధగా విన్న రాయులు ఈ దొంగతనం యెవరు చేసారు, యెక్కడ చెసారు అని ప్రశ్నించారు.వృద్ధుడు తడపడడం చూసి "నీకేమి భయం లేదు, చెప్పు" అని రాయులు ప్రోత్సహించారు."నా నూరు నాణాలు దొంగలించింది మీరే స్వామి" అన్నాడా వృద్ధుడు."నిన్న రాత్రి నా కలలో వచ్చి మీరే అవి దోచారు అని చెప్పాడా వృద్ధుడు."రాయులకు చాలా కోపం వచ్చింది. "యేమిటీ వెటకారం! కలలో జరిగినది నిజమనుకుంటే ఎలా?" అని కోపంగా అడిగారు. ఈ మాట విన్న వృద్ధుడు తన గెడ్డం, మీసం తీసేసి, కర్రను పక్కకు పడేసి, పగటి వేషాన్ని విప్పేసాడు. చూస్తే అతను తెనాలి రామకృష్ణ."క్షమించండి స్వామి – మీ కలను నిజం చేయడం ఎంత కష్టమో నిరూపించడానికే ఇలా చేసాను" అన్నాడు తెనాలి.రాయులకు చాలా నవ్వొచ్చింది. ఇంత చక్కగా ఆయినకు అర్ధమయ్యేలా చెప్పిన తెనాలి రామకృష్ణను ఆయన చాలా అభినందించారు.

**ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1) విజయనగరమనే సామ్రాజ్యాన్ని ____________________ పరిపాలించేవారు.

2) కలలో ఆయినకొక అందమైన ___________________ కనిపించింది.

3) ఒక రోజు సభకొక ____________________ వచ్చాడు.

4) గాలిలోతేలే భవనాన్ని కట్టడం _______________________

5) శ్రీ కృష్ణదేవరాయులు _______________________ఆయిన చాలా అభినందించారు.

**ఈక్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

1) శ్రీ కృష్ణదేవరాయులు నిద్రలో ఏకలను కన్నారు ?

2) భవనాన్ని కట్టిన వారికి ఎటువంటి బహుమానము ఇస్తానన్నారు ?

3) శ్రీ కృష్ణదేవరాయుల కలలో కనబడిన భవనము ఎలా ఉన్నది?

4) వృద్ధుడు ఎన్ని నాణాలు పోయినవి అని చెప్పాడు ?

5) వృద్ధుడు వేషాన్ని వేసినది ఎవరు ?